వార్షిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా సాయుధ దళం తనిఖీ

క్రమశిక్షణతో విధులను నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలి
- అనంతపురం రేంజ్ డీఐజీ ఎం. రవి ప్రకాష్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : స్థానిక పెరేడ్ మైదానం లో ఆదివారం జరిగిన ఇన్స్పెక్షన్ పెరేడ్ ను అనంతపురం రేంజ్ డీఐజీ ఎం.రవి ప్రకాష్ జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి వారితో కలిసి తనిఖీ చేశారు. ఇన్స్పెక్షన్ పెరేడ్లో పాల్గొన్న ఏఆర్ పోలీస్, హెరామ్ గార్డ్స్, బ్యాండ్ పార్టీ చాలా చక్కగా ప్రదర్శించారని వారిని అభినందించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఒక క్రమశిక్షణ తో కూడుకున్న వ్యవస్థ ఆ క్రమశిక్షణను కాపాడుకుంటూ మనం మన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజలతో మర్యాదగా సోదరభావంతో సుహృద్భావంతో మెలగాలి. మనము మన యూనిఫారం ఎంత చక్కగా ధరిస్తామో అదేవిధంగా చక్కటి సేవలను ప్రజలకు అందించి సమాజంలో పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలన్నారు.సాయుధ దళం మరియు బీడీ టీం వారు ఏర్పాటు చేసిన అత్యవసర సమయంలో పోలీస్ శాఖ ఉపయోగించే వివిధ రకాల ఆయుధాల స్టాళ్లను తనిఖీ చేసి పరిశీలించారు. స్పెషల్ పార్టీ వారు ప్రదర్శించిన మాబ్ ఆపరేషన్ డ్రిల్, హెూస్టేజ్ రిలీజ్ ఆపరేషన్ డ్రిల్ ను వీక్షించారు. తదుపరి ఇన్స్పెక్షన్ పరేడ్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం తిరుపతి జిల్లా సాయుధ దళ ప్రధాన కార్యాల యాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి, వాహనాలను తనికీ చేసి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, విమల కుమారి నేర విభాగం, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, లక్ష్మీనారాయణ రెడ్డి సాయుధ దళం, డీఎస్పీలు కాటమరాజు ట్రాఫిక్, రవీంద్రారెడ్డి, నందకిషోర్ సాయిదళం, లక్ష్మణ్ కుమార్ హెూంగార్డ్స్, ఆర్ఐ లు రెడ్డప్ప రెడ్డి, చంద్ర శేఖర్, శ్రీనివాసులు, చలపతి, నాగభూషణం మరియు సాయుధ దళ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్స్ నివారణకు విద్యా సామాగ్రి పంపిణీ: యస్.భారతి

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: తిరుపతిలోని అన్నారావు సర్కిల్ దగ్గర ఆదివారం యానాది కాలనీలోని విద్యార్థిని విద్యార్థులకు పరివర్తన సేవా సంస్థ మరియు శ్రీ భారతి సోషియల్ సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 50 మంది బాలబాలికలకు విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని పరివర్తన సేవా సంస్థ నిర్వాహకులు వల్లం. అమరనాథ్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ భారతి సోషియల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు యస్. భారతి మాట్లాడుతూ తిరుపతి మురికివాడలోని బాల బాలికల విద్యా సాధికారత కోసం మా సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్ పెన్నులు, జామెంట్రీ బాక్సు పంపిణీ చేస్తున్నామని తద్వారా బాలలను నిరంతరం పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని ఆమె తెలియజేశారు.. యస్. ఎన్. రాజా, పరివర్తన సేవా సంస్థ కార్యకర్తలు వెంకటేశు,రమేషు, కాలనీ అభివృద్ధి సంఘం సభ్యులు శ్రీనివాసులు,అంకమ్మ మారమ్మ, వెంకటేశు తిరుమలేశు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యువనేస్తం అసోసియేషన్ మండల కోఆర్డినేటర్‌గా చెంచురత్నమ్మ నియామకం

- అధ్యక్షులు మునిశేఖర్

విశాలాంధ్ర - ఏర్పేడు : యువనేస్తం అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పేడు మండలం రాజుల పాలెం కాలనీలో జరిగిన సమావేశంలో రాజులపాలెం కి చెందిన వై. చెంచురత్నమ్మ వై. అంకయ్య ఏర్పేడు మండల కోఆర్డినేటర్‌గా నియమిస్తూ యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం ముని శేఖర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ స్థానిక రాజులపాలెంలో యువనేస్తం అసోసియేషన్ సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం మేరకు వై. చెంచురత్నమ్మ నీ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగిస్తూ సంస్థ సభ్యులు తీర్మానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా యువ నేస్తం తరపున ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చెంచురత్నమ్మ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత అప్పగించి, పేదలకు సహాయం చేయడానికి అవకాశం ఇచ్చిన యువ నేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ కి మరియు యువనేస్తం కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలబడుతూ, ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న యువనేస్తం అసో సి యేషన్ సంస్థతో కలిసి పనిచేయడం గర్వకారణం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్, యువనేస్తం అసోసియేషన్ కార్యదర్శి జస్వంత్, సభ్యులు వెంకటేష్, నాగమణి,లక్ష్మీ, స్రవంతి, శిరీష,ముత్యాలమ్మ,లక్ష్మీ మరియు ఎస్టీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న పథకాలు వివరించండి

విశాలాంధ్ర - వెంకటగిరి : నేదురుమల్లి నివాసంలో మా నమ్మకం నువ్వే జగన్‌లి కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బాలాయపల్లిమండల కన్వీనర్లు, సచివా లయ కన్వీనర్లు, గృహ సారదలు వాలంటీర్లకుతో మా నమ్మకం నువ్వే జగన్‌లి కార్యక్రమపై చేయవలసిన విది విధానాల గురించి తెలియజే యడమైనది మరియు మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారదలు వాలంటీర్ల అందరు మీకు కేటాయించిన గృహాలకు వెళ్లి జగనన్న పథకాలనువివరించాలని తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి నియోజవర్గ కోఆర్డినేటర్ సత్యనారాయణ రెడ్డి గారు మరి యు బాలాయపల్లి కన్వీనర్లు, వాలంటరీస్ మరియు గృహ సారథులు మరియునాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకర్ రెడ్డి మృతికి సిపిఎం సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మాజీ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి గారి మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) తిరుపతి జిల్లా కమిటీ కార్యదర్శి వందవాసి నాగరాజు ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. శంకర్ రెడ్డి తిరుపతి మున్సిపల్ చైర్మన్గా ఉన్న సందర్భంగా ఆయన దృష్టికి తెచ్చిన సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేసే వారిని, కమ్యూనిస్టులు పట్ల వారి పోరాటాల పట్ల సానుకూలంగా ఉండేవారిని ఆయన ప్రకటనలో తెలిపారు. ఆయన మరణం తిరుపతి పట్టణ ప్రజలకు లోటనీ తెలిపారు. ఆయన చేసిన పనులు తిరుపతి ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు.

స్వామీ...! ఇదేం పనయ్యా...?

● దక్షణ కోసం భక్తులపై ఒత్తిడి ●

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో కొంతమంది పురోహితుల తీరు విమర్శలకు తావిస్తోంది. దక్షణ కోసం భక్తుల వెంట పడుతున్నారు. రాహు-కేతు మండపాల్లో ఈ పరిస్థితి చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా రూ.2,500, రూ.5వేలు రాహు-కేతు పూజలు చేసుకునే భక్తుల నుంచి కొంతమంది పురోహితులు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. ఇలా చేయడం వలన చాలా మంది భక్తులు మనోవేదనకు గురవుతున్నారు. రాహు-కేతు మండపాల్లో వసూళ్ల ఆపామని అధికారులు పైకి చెబుతున్నప్పటికీ... చాలా మంది పురోహితులు వసూళ్ల ఆపడం లేదు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం రాహు-కేతు సర్పదోష నివారణ పూజలకు పేరుగాంచిన సంగతి తెలిసిందే. ఈ పూజలు చేసుకోవడానికి దేశ, విదేశాల నుంచి భక్తులు ఇక్కడకు వస్తుంటారు. ఈ ఆలయానికి ప్రధాన ఆదాయ వనరు కూడా రాహు-కేతు పూజలే. ఈ పూజల కోసం ముక్కంటి ఆలయ అధికారులు రూ.500, రూ.750, రూ.1,500, రూ.2,500, రూ.5వేలు టికెట్లు అందుబాటులో ఉంచారు. ఈ పూజలు సగటున రోజుకు 3వేలకు పైగా జరుగుతుంటాయి. వారంతాల్లో 4వేల నుంచి 5వేల వరకు ఈ పూజలు జరుగుతాయి. దీనిని బట్టి ముక్కంటి ఆలయంలో రాహు-కేతు పూజలకు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థంచేసుకోవచ్చు. రాహు-కేతు మండపాల్లో పని చేసే కొంతమంది పురోహితులు భక్తుల నుంచి దక్షణ పేరుతో డబ్బు వసూలు చేస్తుంటారు. ఈ దక్షణ ఒక్కో మండపంలో ఒక్కో రకంగా ఉంది. ఇది రూ.101తో మొదలై రూ.1,000 వరకు ఉంటోంది. రాహు-కేతు పూజలు చేసే పురోహితులకు రోజూ రూ.వేలల్లో ఆదాయం ఉంటోంది. ఈ పూజలు చేసుకునే భక్తులు కొంతమంది దోష నివారణ కోసం వారే స్వయంగా పురోహితులకు దక్షణ ఇస్తుంటారు. ఈ విధానాన్ని మనం తప్పు పట్టలేం. అయితే కొంతమంది పురోహితులు రాహు-కేతు పూజలు చేసుకునే భక్తుల నుంచి బలవంతంగా వసూలు చేస్తుంటారు. ఈ విధానం విమర్శలకు తావిస్తోంది. వారు అడిగినంత దక్షణ ఇవ్వక పోతే కొంతమంది పురోహితులు భక్తులను పరుష పదజాలంతో మాట్లాడిన సంఘటనలు కూడా ఉన్నాయి. రూ.2,500, రూ.5వేలు పూజలు చేసుకునే భక్తులకు ఇలాంటి చేదు అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. ఈ రెండు మండపాల్లో ఒక్కో భక్తుని నుంచి సగటున రూ.500లు దక్షణ పేరుతో వసూలు చేస్తున్నారు. అంతకు కొంత తగ్గినా పురోహి తులు ఒప్పుకోవడం లేదు. రాహు-కేతు మండపాల్లో దక్షణ వసూలు చేయకూడదని ఆలయ అధికా రులు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేశారు. వసూళ్ల ఆపడానికి రాహు-కేతు మండపాల్లో నిఘా కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. అయినా వసూళ్ల మాత్రం ఆగడం లేదు. రాజకీయ పలుకుబడి ఉన్న వారికి మాత్రమే ఈ మండపాల్లో విధులు చేసే అవకాశం లభిస్తుంది. రాజకీయ అండ చూసుకుని కొంతమంది పురోహితులు రెచ్చి పోతున్నారు. వీరు ఆలయ అధికారులు ఆదేశాలను ఖాతరు చేయడం లేదు. వీరి తీరు కారణంగా ఆలయానికి చెడ్డ పేరు వస్తోంది. ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి రాహు-కేతు మండపాల్లో భక్తుల నుంచి వసూళ్ల ఆపడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సుబ్బరాజుకు మాతృవియోగం

విశాలాంధ్ర-తిరుపతి: ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్ - హెచ్ఆర్ డి) ఎస్వీఎస్ సుబ్బరాజు తల్లి ఎన్. వాసుదేవమ్మ (85) ఆదివారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. కాగా, నెల్లూరు పట్టణంలో సోమవారం ఆమె అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-కోట: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సన్నారెడ్డి దయాకర్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించుకుందాం అంటూ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు కోటలోని బిజెపి కార్యాలయంలో మండల నాయకులకు,శక్తి కేంద్ర ప్రముఖులకు ఎన్నికలలో అనుసరించాల్సిన విధానా లపై దిశానిర్దేశంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని దానిని ప్రచార అస్త్రంగా చేసుకొని ప్రజల్లోకి వెళ్లాలని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వనబాక కోటేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తెన అంబరీష్ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథంవాసు, ఉపాధ్యక్షులు కుమార సుధాకర్,మహిళా మోర్చా అధ్యక్షురాలు కిల్లా మంగమ్మా, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మాదన గురుదేవయ్యా,కిసాన్ మోర్చా అధ్యక్షులు ఈ నిరంజన్,దళిత మోర్చా నాయకులు కిషోర్,ఎం రమణయ్య నికేష్ పరశురాం సాయి విశ్వనాథం సాయి ఏ శ్రీనివాసులు నాగయ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

10న ఎస్ఎస్ఎల్వీ డి2 రాకెట్ ప్రయోగం

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుండి ఈనెల 10వ తేదీ ఇస్రో శాస్త్రవేత్తలు ఎస్ ఎస్ ఎల్ వి డి 2 రాకెట్ను నింగిలోకి పంపేందుకు సిద్ధమయ్యారు. చిన్న తరహా ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తక్కువ కక్షలోకి చేర్చి ఎక్కువ ప్రయోజనాలజించడానికి ఇస్రో ఎస్ఎస్ఎల్వీ సీరియస్ ను సిద్ధం చేసింది, అయితే గత ఏడాది ఏడున ప్రయోగించిన ఎస్ఎస్ఎల్వి తొలి ప్రయోగం విఫలమైంది. అప్పటినుండి శాస్త్రవేత్తలు ఈ తరహా మరో రాకెట్ ను సిద్ధం చేశారు. ఎస్ ఎస్ ఎల్ వి డి వన్ వైఫల్యాన్ని అధికమించి మళ్లీ విజయతీరాలకు చేరాలన్న లక్ష్యంతో ఎస్ఎస్ఎల్వి డి2 ను ఉపయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా భారతీయ భూపరిశీలన ఉపగ్రహం ఈవో ఎస్ 07 విగ్రహాలతో పాటు మరో రెండు మైక్రోశాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చమన్నారు. ఈ ప్రయోగాన్ని పదో తేదీ ఉదయం 9 గంటల 18నిమిషాలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించనున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు.

108 క్షీర కలశముల ప్రతిష్ట పూజ

- చెంగాలమ్మను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు పౌర్ణమి సందర్భంగా చైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి సమక్షంలో కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో 108 క్షీర కలశము ప్రతిష్టించి పూజలు నిర్వహించి తదుపరి శ్రీ అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించి అనంతరం మహాచండియాగం జరుపుట జరిగినది. ఉభయకర్తలుగా శ్రీ చెరుకుపల్లి రామ్ కుమార్ శ్రీమతి శ్రీలక్ష్మి దంపతులు సూళ్ళూరుపేట వారు వ్యవహరించారు. శ్రీ అమ్మవారిని తిరుపతి జిల్లా, కలెక్టర్ శ్రీ కె.వెంకటరమణ రెడ్డి కుటుంభ సమేతముగా దర్శించుకొని పూజలు నిర్వహించుట జరిగినది. వారిని చైర్మన్, మరియు కార్యనిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి ప్రసాదములు అందజేసి వేదపండితులచే ఆశీర్వచనము చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ చంద్రశేఖర్ రెడ్డి, వంకా దినేష్ కుమార్, ఓలేటి బాల సత్యనారాయణ, మన్నెముద్దు పద్మజ, బండి సునీత, పెనుబెటి మారెమ్మ, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు ముంగుర అమరావతి, మున్సిపల్ చైర్మన్, దబ్బల శ్రీమంత్ రెడ్డి, ఎమ్మార్వో కె.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా శివయ్య బ్రహ్మోత్సవాలు ఎమ్మెల్యే (ఫోటో 49)

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలకమండలిలతో కలిపి ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాలకమండలికి సూచించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఈనెల 13వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను శ్రీ కాళహస్తీశ్వర పాలకమండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆలయంలోని శ్రీ మేధాగురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద ఉంచి విశేష పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలకమండలిలతో కలిపి ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించవలెనని పాలకమండలి వారిని, ఆలయ అధికారులను పట్టణ ప్రజలను ఆకాంక్షించారు. తదనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో ఆలయ అధికారులు అందరితో సమన్వయపరచుకొని శివరాత్రి బ్రహ్మోత్సవములను అత్యంత వైభవంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గత నాలుగు రోజుల నుండి అన్ని పనులను ప్రతి విభాగం నందు దశల వారీగా చర్చించుకొని ప్రతి పనిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎటువంటి లోపాలు లేకుండా మహాశివరాత్రి బ్రహ్మోత్సవములను విజయవంతంగా పూర్తి చేసే దిశగా ఆలయ పాలక మండలి సభ్యులతో పాటూ అధికారులు అందరూ కూడా కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వాహణ అధికారి కే.వి.సాగర్ బాబు, ఆర్.డి ఓ. రామారావు, శ్రీకాళహస్తీశ్వర ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్నా రాయల్, రమాప్రభ, పసల సుమతి, కొండూరు సునీత, లక్ష్మీ, ప్రత్యేక ఆహ్వానితులు నీలా, వయ్యాల కృష్ణా రెడ్డి, గుమ్మడి బాలక్రిష్ణయ్య, చంద్రయ్య శెట్టి, పసల క్రిష్ణయ్య పాలమంగళం రవి, నందా మెడికల్స్ నందా, సెన్నేరు కుప్పం, భాస్కర్ ముదిరాజ్, చల్ల జయరామయ్య, యాతిరాజులు, న్యాయవాది లక్ష్మీపతి, కేపిర్ శశి, నరసింహా, బాల గౌడ్ఆ, లయ అధికారులు పాల్గొన్నారు.

అభిమానుల నడుమ శ్రీమంత్ రెడ్డి జన్మదిన వేడుకల సంబరాలు

- పట్టణంలో పలు వార్డులో అభిమానులు అన్నదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు దబ్బల రాజారెడ్డి నివాసం నందు ఆదివారం ఘణంగా నిర్వహించారు. వేడుకూ ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీ చెంగలమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ దువ్వూరు బాల చంద్ర రెడ్డి విచ్చేసి కేక్ కట్చేసి పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కలత్తూరు శేఖర్ రెడ్డి,తడ మండలం, సూళ్లూరుపేట పట్టణం వైస్సార్సీపీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, అధికారులు సచివాలయం పట్టణ ప్రజలు,శాలువా, పూలబుకెలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలు వార్డో అభిమానలు నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో బాలచంద్ర రెడ్డి, శ్రీమంత్ రెడ్డి పాల్గొన్నారు. ఓడూరు రమణారెడ్డి, తడ రఘు రెడ్డి, తడ మండల బాబు రెడ్డి, గోగులు తిరుపాలు ,తుపాకుల ప్రసాదు, ఎమ్మార్వో రవికుమార్ ,బాబూజీ కాలనీ షార్ వైజంక్షన్ నందు రాజ్ కుమార్ గౌడ్, సురేష్ రాయల్స్,తరువాత సూళ్లూరు లో సంతోష్, కార్తీక్, శ్రవణ్, బజారు వీధి నందు శ్రవణ్ మ్యాడీ, ఇరువురు బాణచ్చలు, తీన్మార్ బ్యాండ్ ఆట పాటలతో,స్వాగతం పలికి భారీ కేక్ కట్చేసి,అందరికి పంచిపెట్టి,పలువురుకు అన్నదానం చేసారు. పందలగుంట ఎస్టి జన్మదిన పాఠశాల నందు నిషాంత్ సుల్తాన వక్ఫ్ బోర్డు డైరెక్టర్, ప్రెసిడెంట్ స్వప్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులు, చిన్నారులకూ పంచిపెట్టి, పుస్తకాలు పెన్సిల్లు,అందజేశారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం లాభదాయకం

సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు
డ్రోన్‌లు ఉపయోగించి పురుగుమందులు పిచికారిపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - కేవీపీ పురం : ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నదని, కారణం వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడమేనని, రైతులు ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యవసాయం చేయడం వలన ఖర్చులు తగ్గి లాభసాటి అవుతుందని తిరుపతి రాస్ కృషి విజ్ఞనకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ ఎస్. శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కే.వి.బి పురం మండలంలోని సూరమాల గ్రామంలో వ్యవసాయంలో డ్రోన్ లు ఉపయోగించి పురుగుమందుల పిచికారీ పై అవగాహన కల్పించి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించి భారతీయ వ్యవసాయ పరశోధనా మండలి, న్యూ ఢిల్లీ వారు వ్యవసాయ డ్రోన్ ల వినియోగాన్ని రైతులకు చేరవేయడానికి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ను ఎంపిక చేయటం జరిగిందని, ఈ ప్రాజెక్ట్ లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో రైతు పొలాలలో డ్రోన్ వినియోగించి ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సాంకేతికత గురించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కూలీల సమస్య అధికంగా ఉండటం, అధిక కూలీ రెట్లు వల్ల సాగు ఖర్చు అధికంగా ఉంటోందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో డ్రోన్ వినియోగించి పిచికారీకి ఎకరాకు 6 నుండి 8 నిమిషాల సమయం పడుతుందని, కేవలం 10 లీటర్ల నీరు ఎకరాకు సరిపోవటంతో పాటు సాధారణ పద్దతిలో వినియోగించే మందులో 75 నుండి 80 శాతం మందు సరిపోతుందని తద్వారా నీరు, పురుగుమందు, కూలీల ఖర్చుతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని, మామూలు పద్దతి కన్నా ఈ పద్ధతిలో పురుగుమందు ప్రభావం బాగా ఉంటుందని రైతులు ఈ నూతన సాంకేతికతను వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తరువాత గ్రామంలో 25 ఎకరాల నిమ్మ గడ్డి పొలంలో డ్రోన్ వినియోగించి నానో యూరియా పిచికారీ పై ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా నిమ్మ గడ్డి, ఇతర ఔషధ మొక్కల సాగు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పద్మజ, రాము కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సత్యవేడు టిడిపిఇన్‌ఛార్జి హెలెన్ కు ఘన సన్మానం



విశాలాంధ్ర - కేవీబిపురం : తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమి తులైన మాజీ ఎమ్మెల్యే సిహెచ్ హేమలత కుమార్తె హెలెన్ను సత్యవేడు టిడిపి నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. టిడిపి అధిష్టానం హెలెన్ను సత్యవేడు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియమించడంతో కెవిబి పురం పార్టీ అధ్యక్షులు బి.రామాంజులనాయుడు నేతృత్వంలో ఆ పార్టీ నేతలు ఇన్‌ఛార్జి హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలతను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో తిరుపతి పార్లమెంటు రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి గోపీనాథ్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ యువత అధ్యక్షులు లక్ష్మీపతి రాజు, సత్యవేడు నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ కంద స్వామి, సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు ఉన్నారు.

శ్రీశ్రీశ్రీ సిద్ధులయ్య స్వామికి ప్రత్యేక అభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణం, కొండమిట్ట, పిళ్ళారిగుడి వీధిలో, కైలాసగిరి పర్వతము పై వెలసియున్న శ్రీశ్రీశ్రీ సిద్ధులయ్య స్వామి వారి 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకములను ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బేరివారి మండపం వద్ద నిర్వహించిన "అన్నదాన కార్యక్రమం" నందు బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనందకుమార, బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఘనంగా ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రారంభం

అత్యాధునిక వసతులతో 250 పడకలకు విస్తరణ - 24/7 క్రిటికల్ కేర్ మరియు ఎమర్జెన్సీ సేవలు
ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్ వ్యవస్థాపక చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆజాద్ మూపెన్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : భారతదేశంతో సహా ఏడు దేశాలలో వైద్య సేవలను విస్తరింపజేసి,అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్ సంస్థ గత 9 సంవత్సరాలుగా రాయలసీమ, నెల్లూరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నారాయణాద్రి హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్‌ను ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, అటవీ, పర్యావరణ,సైన్స్ అండ్ టెక్నాలజీ, గనులు అండ్ భూగర్భ శాస్త్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఉప ముఖ్య మంత్రి ,ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి నారాయణస్వామి,పర్యాటకం, సంస్కృతి,యువజన అభివృద్ధి మంత్రి ఆర్.కే రోజా ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్ వ్యవస్థాపక చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆజాద్ మూపెన్ మాట్లాడుతూ జిసిసి,భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌లలో ఒకటైన ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.భారతదేశంలోని టైర్ 2,3 నగరాలకు ఆస్టర్ తన హెల్త్‌కేర్ సేవలను విస్తరింపజేసే దృష్టికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో 6వ ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ యూనిట్ భారతదేశంలో 18వది అని ఆయన తెలిపారు.ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రారంభంతో మేము ఒక అడుగు దగ్గరగా ఉన్నామన్నారు.టైర్ 2,3 నగరాల్లోని జనాభాకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించాలన్నదే మా దృక్పథం అని తెలిపారు.ఈ ప్రాంతాల్లోని ప్రజలకు సరసమైన ఖర్చుతో పాటు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ చాలా అవసరం.ఆస్టర్ నారాయణాద్రి ప్రారంభం మా పాదముద్రలను ఇంటి గుమ్మాలకు విస్తరించడానికి ఆస్టర్ యొక్క అసెట్-లైట్ మోడల్ విధానాన్ని అనుసరిస్తూ,సేవ చేయడానికి ఉన్నామన్నారు.అందుకు ఓఎమ్ వ్యూహంలో భాగంగా, ఆస్టర్ ప్రస్తుతం ఉన్న 150 పడకల ఆసుపత్రిని 250 పడకలకు విస్తరించాలని యోచిస్తోంది,దీనిని పూర్తి సేవ తృతీయ సంరక్షణ కేంద్రంగా మారుస్తుందన్నారు. న్యూరోసైన్సెస్,మల్టీ-ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్, ఆంకాలజీ, గ్యాస్ట్రో సైన్సెస్,కార్డియాక్ సైన్సెస్ వంటి సూపర్ స్పెషాలిటీలతో పాటు రుమటాలజీ,ఎండోక్రినాలజీ, స్త్రీలు,పిల్లలు తది తర విభాగాలను అందుబాటులోకి తేవడమే కాక అత్యాధునిక పరికరాలతో ఆసుపత్రిలో ఎమర్జెన్సీ,క్రిటికల్ కేర్‌ను 24 గంటలూ అందిస్తున్నామని ఆయన తెలిపారు.ఎటువంటి అత్యవసర సమయంలోనైనా మెరుగైన వైద్య సేవలు ఆస్టర్ ఆసుపత్రిలో పొందవచ్చని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాల్సిందిగా ఆయన కోరారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు మాట్లా డుతూ ప్రపంచ దేశాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆస్టర్ హాస్పిటల్ తిరుపతిలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రం తన పౌరులకు అత్యుత్తమ నాణ్యమైన సంరక్షణను అందించడంలో ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని తెలిపారు .కోవిడ్ తర్వాత అంతర్జాతీయ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను మనమందరం గ్రహించామని,మెట్రో నగరాల్లోనే కాకుండా టైర్ 2,3 నగరాల్లో కూడా ఇటువంటి సేవలను తీసుకురావడం మంచి పరిణామం అన్నారు.లక్షలాది మంది భక్తులు తిరుపతి పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు,పరిసర ప్రాంతాలలో చాలా అభివృద్ధి జరిగిందని, అవసరమైన వారికి నాణ్యమైన వైద్యం అందిం చడమే ముఖ్యంగా ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్ జాతీయ,అంతర్జాతీయ ఉనికిని కలిగి ఉన్న అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ కంపెనీలలో ఒకటిగా ఉందన్నారు. అటువంటి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సంస్థలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం, విస్తరిస్తున్న సౌకర్యా లను కలిగి ఉండటం తిరుపతి వైద్యభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ వైద్యానికి రాష్ట్రప్ర భుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న దన్నారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రతి పేదవాడికి కూడా కార్పొరేటర్ వైద్యం అం దాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క వైద్యాన్ని ఆరోగ్య శీలో చేర్చి ఉచితంగా వైద్య సేవలు అందిoచడం నిజంగా గొప్ప విషయం అన్నారు.అత్యాధునిక వైద్య పరికరాలతో ఆస్టర్ నారాయ ణద్రి ఆసుపత్రిలో కూడా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ఉచితంగా అందిం చడం వలన పేద ప్రజలకు మంచి వైద్యం అందుతున్నదని తెలిపారు. అనంతరం మంత్రి ఆర్.కె రోజా మాట్లాడుతూ మెడికల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆస్టర్ హెల్త్ క్లినిక్ వారు నారాయణాద్రి హాస్పిటల్ అనుసంధానంగా ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ,నెల్లూరు జిల్లా ప్రజలకు అందుబాటు ధరలలో అంతర్జాతీయ ప్రమాణాలతో తృతీయ ఆరోగ్య సంరక్షణను అందించాలనే ఉద్దేశ్యంతో 2014లో నారాయణాద్రి హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించబడం జరిగింద న్నారు.ఎన్‌హెచ్ఆర్ఐ వారి అంచనాలకు తగ్గట్టుగానే నిలిచిందని తెలిపారు. తృతీయ ఆరోగ్య సంరక్షణను అందించడంలో కోవిడ్ కాలంలో కూడా ఇది ఆంధ్ర రాష్ట్రంలోని అత్యుత్తమ ఆసుపత్రులలో ఒకటిగా ఉందని ఆయన తెలి పారు.ఇప్పుడు ఈ ఆసుపత్రిని అంత ర్జాతీయ ప్రమాణాలతో తాత్కా లిక ఆరోగ్య సంరక్షణను అందించే దశకు తీసుకెళ్లే ఉద్దేశ్యంతో మేము ఆస్టర్ డిఎమ్ హెల్త్ కేర్ వారితో చేతులు కలవడం జరిగిం దన్నారు. ఆరోగ్య సంరక్షణ ఇక నుంచి ఎన్‌హెచ్ఆర్ఐ సేవలను ఆస్టర్-నారాయణాద్రి హాస్పిటల్స్ పేరుతో చేపట్టనున్నామని,ఈ కలయిక వారి ఆరోగ్య సంరక్షణ స్థాయిని ముం దుకు తీసుకెళ్తుందని సంతోషం వ్యక్తం చేశారు. రాయలసీమ,నెల్లూరు ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నత ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్ళనున్నామని ఈ సందర్భంగా డాక్టర్ సునంద కుమార్ రెడ్డి తెలిపారు.లి ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ : ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ హెల్త్‌కేర్ లిమిటెడ్ జిసిసి,భారతదేశంలో పని చేస్తున్న అతిపెద్ద ప్రైవేట్ హెల్త్‌కేర్ సర్వీస్ ప్రొవైడర్‌లలో ఒకటి.క్లినికల్ ఎక్సలెన్స్‌పై అంతర్లీన ప్రాధాన్య తతో,మా ద్వారా ప్రాథమిక,ద్వితీయ, తృతీయ,క్వార్టర్నరీ హెల్త్‌కేర్‌లో బలమైన ఉనికిని కలిగి ఉన్న ప్రపంచంలోని కొన్ని సంస్థలలో మేము ఒకటి.భారతదేశంతో సహా ఏడు దేశాల్లో 30 ఆసుపత్రులు,121 క్లినిక్‌లు, 459 ఫార్మసీలు,19 ల్యాబ్‌లు, 140 రోగుల అనుభవ కేంద్రాలు.మేము ప్రస్తుతం ఉన్న భౌగోళిక ప్రాంతాలలో 3,622 మంది వైద్యులు మరియు 8,095 మంది నర్సులతో సహా 28,400 మందికి పైగా అంకితభావంతో కూడిన సిబ్బందిని కలిగి ఉన్నాము, మా విభిన్న వాటాదారులకు సరళమైన మరియు బలమైన వాగ్దానాన్ని అందజేస్తున్నామన్నారు. ఆస్టర్ మెడికేర్ అక్స్ను బ్రాండ్‌లలో మా విభిన్నమైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా జి.సి.సి రాష్ట్రాల్లోని అన్ని ఆర్థిక విభాగాలను చేరుకు ంటామ న్నారు. భారతదేశంలోని 214 ఫార్మ సీలతో సహా ఆల్ఫాన్ రిటైల్ ఫార్మసీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆస్టర్ నుండి బ్రాండ్ లైసెన్స్‌తో నిర్వహి స్తోంద న్నారు. వారితోపాటు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యా పు మధుసూదన్ రెడ్డి,సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, కోడూ రు ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు,పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, తంబలపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి,నగర మేయర్ డాక్టర్ శిరీష,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, తిరుపతి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆదివారం పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆయన ఆస్పత్రి ప్రాంగణం అంతా తిరిగి బెడ్లపై ఉన్న పేషంట్లను వద్దకు వెళ్లి మీకు అన్ని సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్య సౌకర్యాలు మీకు బాగా అందుతున్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, డాక్టర్ మమత రాణి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టౌన్ యూత్ ప్రెసిడెంట్ హేమంత్ యాదవ్ జన్మదిన వేడుకలు



పలమనేరు - విశాలాంధ్ర : పలమనేరు టౌన్ యూత్ ప్రెసిడెంట్ హేమంత్ యాదవ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగిందనారు.ఈ కార్యక్రమంలో బి సి ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి యాదవ్, ప్రదీప్, వైయస్సార్సీపి నాయకులు పార్థసారథి,బిసి చిత్తూరు డిస్టిక్ యూత్ ప్రెసిడెంట్ నయూం భాష బిసి ఉద్యోగ సంఘ నాయకులు ఆనంద్ బాబు, పలమనేరు బిసి స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ సుభాష్ కుమార్, ఫ్లవర్ మార్కెట్ చైర్మన్ అబ్బయ్య, బిసి గంగవరం యూత్ ప్రెసిడెంట్ చాణుక్య , బిసి స్టూడెంట్స్ లీడర్ వంశీ, శశి ,నితీష్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు కిరణ్, కాట్రాజ్ శీను, హరి, గోపి , బాంబే షేక్ తదితరులు పాల్గొన్నారు.

అభిమాని ఇంట పుట్టినరోజు వేడుకలకు ఆత్మీయుడుగా హాజరైన ఆకుల గజేంద్ర ప్రసాద్

పలమనేరు - విశాలాంధ్ర: నియోజకవర్గం పెద్దపంజాణి మండలం ముత్తుకూరు గ్రామంలో ఉండు వైసిపి మండల దళిత నాయకుడు మంజునాథ్ కొడుకు హర్షవర్ధన్ కూతురు పరనిక పుట్టినరోజు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంజునాథ్ కొడుకు కూతురు పుట్టిన రోజు ఒకే రోజు రావడంతో ఇద్దరికీ వస్త్ర బహుకరణ చేశారు. అనంత రం కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు. పిలిచిన వెంటనే అందరివాడులా వెళ్లి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల గజేంద్రప్రసాద్ మానవత్వాన్ని చూసి మంజునాథ్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆకుల అభిలాష్ కు సినీ హీరో సుమన్ చేతుల మీదుగా ఎన్టీఆర్ కళారత్న అవార్డు



పలమనేరు - విశాలాంధ్ర :చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలో ఉన్న అందరివాడు అన్నదాన ధర్మకర్త,వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ తనయుడు ఆకుల బాబా అభిలాష్ కు అధర్వ్య గౌరవం దక్కింది. ప్రముఖ నటుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా శ్రీ రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రముఖ కలవేదిక శ్రీ త్యాగరాయ గానసభ కలవేదికలో ప్రముఖ ఎన్టీఆర్ కళా రత్న అవార్డు ను ప్రముఖ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. అభిలాష్ వల్ల అమ్మ ఆకుల హేమలత గారి పేరుపై ఏర్పాటు చేసిన ఆకుల హేమలత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేసిన పలు సేవ కార్యక్రమాలు గుర్తించి అదే విధంగా అభిలాష్ పలు షర్ట్ ఫిల్మ్ లో తనదైన శైలిలో ఆకట్టుకోవడంతో ఈ ప్రముఖ అవార్డ్ అందచేశా ముఅని శ్రీరామరాజు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్న అభిలాష్ మాట్లాడుతూ... తన తల్లి తండ్రి నేర్పిన సేవ దృక్పథానికి ఈ అవార్డు అంకితం ఇస్తున్నట్లు తెలుపుతూ రాబోవు రోజులో ఇంకా సేవ కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డు తొలి సంకేతం అని మరణించిన తన తల్లి ఆకుల హేమలతమ్మ కు అవార్డు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. పెద్దల సమక్షంలో అవార్డు తీసుకోవడం దేవుడు ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తాను అని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆకుల గజేంద్ర ప్రసాద్ గారి అభిమానులు తమ శయలి లో జే ఆర్ బాస్ కి అభినందనలు తెలిపారు.

ఆలయంలో భక్తుల సౌకర్యాలు,దర్శనాలకు పెద్దపీట వేస్తాం

- సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి



విశాలాంధ్ర- సత్యవేదు:సత్యవేదు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యాలు,దర్శనాలకు పెద్దపీట వేస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి(ముని చంద్రశేఖర్ రెడ్డి) స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆలయాన్ని సందర్శిస్తున్న భక్తులు త్వరితగతిన సులువుగా స్వామివారి దర్శనాలు చేసుకోవడానికి క్యూలైన్ లలో మార్పులు చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే సర్వదర్శనంతో పాటు,ప్రత్యేక క్యూలైన్లో మార్పులు చేయడం జరుగుతుందన్నారు.అలాగే ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం అదనపు వసతి గృహాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తామన్నారు ఇవేగాక భక్తుల కోసం అదనపు మరుగుదొడ్లు,స్థానపు గదులను నిర్మించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. పరిశుభ్రతలో భాగంగా ఆలయ ప్రాంగణంలో చెత్తాచెదారం ఎక్కడంటే అక్కడ పడేయకుండా నిర్దేశిత ప్రాంతాల్లో చెత్త తొట్టిలను ఏర్పాటు చేస్తామన్నారు.దీంతోపాటు ఆలయం చుట్టూ అసంపూర్తిగా నిలిచిన ప్రహరీ గోడను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామ న్నారు.ఆలయ ప్రాంగణాన్ని సుందరవణంగా తీర్చిదిద్దడానికి కొన్ని దేవతామూర్తులకు సంబంధించిన చెట్లను పెంచడం జరుగుతుందన్నారు. ఉత్సవమూర్తుల ఊరేగింపుకు ప్రస్తుతం రథం తయారీ ఉన్న నేపథ్యంలో స్థలం సౌలభ్యం ఉన్నచోట ఆలయం చుట్టూ మాడవీధులను అవసరం మేరకు విస్తరించి సిమెంట్ రోడ్డు నిర్మిస్తామన్నారు.గత పదేళ్లుగా పెండింగ్లో ఉన్న కోనేటి నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి అవసరమైన చర్యలు చేపడతా మన్నారు. అలాగే సురుటుపల్లి ఆలయానికి సంబంధించిన ఆస్తులను పరిరక్షించడంతోపాటు వాటిని నిర్దేశిత కాలపరిమితతో లీజుకు ఇవ్వడం ద్వారా ఆలయ ఆదాయాన్ని పెంచడం జరుగుతుందన్నారు. దీంతోపాటు ఆలయా నికి పక్కనే మెయిన్ రోడ్ ఆనుకొని ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి తగు ప్రతి పాదనలను సిద్ధం చేస్తామన్నారు.గుడి ముఖద్వారా నిర్మాణాలను చేపట్టి వాటిని పూర్తి చేయించడం ద్వారా ఆలయానికి మరింత శోభ తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆలయంలో పనిచేస్తున్న సిబ్బం దిలో క్రమశిక్షణ వారి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించడానికి చొరవ చూపడం జరుగుతుందన్నారు.పైగా ఆలయ సిబ్బందికి యూనిఫామ్ దుస్తులు అమలు చేయాలన్న ఉద్దేశం ఉందన్నారు.అలాగే ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది విధులను షిఫ్ట్ పద్ధతిలో అమలు చేయడానికి సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తా మన్నారు. ఆలయంలో చేపట్టబోయే అభివృద్ధి పనులన్నీ దాతల విరాళాలు,సహకారంతో అంచలం చలుగా పూర్తి చేస్తామన్నారు.మరో ఆరు నెలల లోపల సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వరస్వామి వారి ప్రాచుర్యాన్ని అన్ని రాష్ట్రాలలో వ్యాపించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఏదేమైనా భక్తుల సౌక ర్యాలే పరమావధిగా,ఆలయ ఆదాయాన్ని గణనీయంగా పెంచడానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు,స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సహకారంతో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల ముందుకు వెళ్లనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

జల్లికట్టు జోరు...యువకుల బేజారు..!

- పట్టీల కోసం బాహా బాహీ - సుమారు మూడు గంటలు ఉద్రిక్తత - పోలీసుల రంగప్రవేశం

విశాలాంధ్ర- వెదురుకుప్పం: సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంప్రదాయం పేరుతో నిర్వహించే జల్లికట్టు కాస్తా ఏడాదంతా ఎప్పుడుబడితే అప్పుడు నిర్వహించే క్రీడ గా మారిపోయింది. ఇదంతా కట్టడి చెయ్యాల్సిన పోలీసులు చేతులెత్తేస్తున్న పరిస్థితి వెదురుకుప్పం లో ఏర్పడిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మండలంలోని చిన్నపోదుచేను గ్రామంలో ఆది వారం జల్లికట్టు నిర్వహించారు. ముందస్తు ప్రచారం ఉండ డంతో జిల్లా లో పలు ప్రాంతాల నుంచి పశువులు,జనం తరలి వచ్చారు. జల్లికట్టు లో ఎద్దులు,ఆవులను ప్రత్యేక అలంకరణలు చేసి వాటి కొమ్ములకు బహుమతులు కట్టి జనంలో కి వదిలారు. వాటిని నిలువరించి పట్టీలు కైవసం చేసుకునే క్రమంలో పలువురు గాయపడడం అలాగే చంద్రగిరి మండలం,వెదురు కుప్పం మండలంకు చెందిన యువకుల మధ్య గొడవలు చోటుచేసుకున్నాయి.బాహా బాహీ కి దిగారు.స్థానికులు ఎంత సర్దుబాటు చేసినా కుదరలేదు.సుమారు మూడు గంటల పాటు గొడవలు,పరస్పర దాడులు చేసుకున్నారు.జల్లికట్టు నిర్వహించిన గ్రామం నుంచి పచ్చికాపల్లం కూడలికి చేరుకుని తిరిగి గొడవలకు తలబడ్డారు.ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.కొంతో ఎపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.స్థానిక పోలీసులకు సమాచారం అందించిన నేపథ్యంలో వారు రంగప్రవేశం చేసి కాస్త పరిస్థితి సర్దుబాటు చేశారు.జల్లికట్టు నిర్వహణ యువతకు వ్యసనంగా మారిపోతోంది పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎక్కడ జల్లికట్టు జరిగినా వేలాదిమంది జనం పాల్గొనడం ,ప్రమాదాలకు గురికావడం,కొట్లాటల్లో భాగస్వాములు కావడం వంటివి పోలీసులు కట్టడి చెయ్యాల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు అభిప్రాయవడుతున్నారు.

ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు ఆశయాలను కొనసాగిద్దాం

- ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజా కళాకారుడు డాక్టర్ గరికపాటి రాజారావు ఆశయాలను తమ వంతు బాధ్యతగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య స్పష్టం చేశారు . ఆదివారం తిరుపతి రూరల్ ఓటేరు గ్రామపంచాయతీ లోని గంగిరెడ్డుల కాలనీలో గరికపాటి రాజారావు 108వ జన్మదిన వేడుకలను ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ 1943లో రాజారావు నాయకత్వంలో అఖిలభారత ప్రజానాట్యమండలని స్థాపించారన్నారు . ఆయన డాక్టర్ వృత్తి నీ కొనసాగిస్తే మనిషికి పట్టిన రోగాన్ని మాత్రమే నయం చేయగలమని కానీ సమాజానికి పట్టిన రోగాన్ని నయం చేయాలంటే ఏదో చేయాలన్న తపనలో ఆలోచనలో కళలు అనే ఆయుధాన్ని ఆయన ఎంచుకున్నారని తెలిపారు. ఎందరో నటీ నటులను తయారుచేసి నాటక రంగంలో మెప్పింపజేసి సినీ ప్రపంచానికి అందించిన ఘనత డాక్టర్ రాజారావు గారిది అన్నారు . ప్రజా కళల ద్వారానే సంస్కృతి సాంప్రదాయాలను , మానవ విలువలను నిలబెట్టగలమని ఎంతగానో నమ్మిన వ్యక్తి రాజారావు గారు తమ తుది శ్వాస విడిచే వరకు కళలనే సాధనంగా తీసుకుని పనిచేశారు. నేటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న కులాలు, మతాలు మూఢన మ్మకాలతో ఈ దేశం మళ్లీ వెనక్కి వెళ్లే పరిస్థితిని బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్నదని బిజెపి మతోన్మాద ఆలోచనలు తుదముట్టిం చాలంటే పదునైన కళారూపాలను తీసుకురాగలిగినప్పుడే అది సాధ్యమవుతుందని ఆయన ఆశించినట్లు చేసినప్పుడే రాజారావుకి ఘనమైన నివాళులని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి పాలకులు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కొత్త కళారూపాలతో ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలపై ఉందన్నారు. ఆ దిశగా ప్రజానాట్యమండలి కూడా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు, సహాయ కార్యదర్శి దప్పుసూరి, సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, జానపద నాటక రంగ కళాకారుడు కే పద్మనాభరెడ్డి , ఎ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం రామకృష్ణ ,పూర్ణ , స్వప్న , అలివేలు , బాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా రంగనాయక స్వామి ముఖదారం ప్రతిష్ట

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని గరగలపల్లి వెంకటాపురం లో వెలసిన శ్రీ రంగనాయకుల స్వామి ఆలయం పునరుద్ధరణ లో భాగంగా బోజ్జి నాయన పల్లి గ్రామస్తులు మరియు 18 గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చానతో ఆదివారం నాడు ముఖ ద్వారాన్ని ప్రతిష్ఠించారు ఈ ఆలయం ఎంతో పురాతనమైనది ఈ ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు అదే చోటు నూతనంగా ఆలయాన్ని నిర్మించాలన్న దృఢ సంకల్పంతో దాతల సహకారంతో ఈ ఆలయాన్ని కర్ణాటక నుంచి శిల్పులను రప్పించి రాతితో ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు ఆలయ ముఖద్వారా ప్రతిష్టకు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి: ఆర్డీవో

విశాలాంధ్ర - పాలసముద్రం : రైతులు వంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని నగిరి ఆర్డీవో సుజన తెలిపారు ఆదివారం నాడు పాలసముద్రం ఏటుకూరుపల్లి తదితర గ్రామ పరిధిలో తాసిల్దార్ బాబు వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ ఆధ్వర్యంలో రైతు పంట పొలాలలో భూమి వద్దకు వెళ్లి ఆర్డీవో పరిశీలించారు రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ వాలంటరీ వ్యవస్థ కచ్చితంగా వంట నమోదు చేశారా లేదా అనేదానిపై ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని కాబట్టి రైతులు కూడా వ్యవసాయ అధికారులతో సంప్రదించి వంట నమోదు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చిత్తూరులో లోకేష్ పాదయాత్ర

విశాలాంధ్ర - చిత్తూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో చేపట్టిన పాదయాత్ర సోమవారం నుంచి చిత్తూరు నియోజకవర్గంలో కొనసాగనున్నది. ఇందుకోసం పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. పూతలపట్టు నియోజవర్గంలో కొనసాగిన ఈ పాదయాత్ర ఆదివారం సాయంత్రం ముగిసింది. సోమవారం ఉదయం చిత్తూరు సమీపంలోని మంగసముద్రం నుంచి లోకేష్ పాదయాత్ర కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ముందుగా లోకేష్ స్థానికంగా ఉన్న బీడీ కార్మికుల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సంతపేట, గాంధీ రోడ్, హై రోడ్డు మీదగా చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం కూడలికి చేరుకుంటారు. అక్కడ ప్రజలు ఉద్దేశించి ప్రసంగించి. తదుపరి జిల్లా పార్టీ కార్యాలయానికి వెళ్తారు. రాత్రి అక్కడే బస్ చేసి మంగళవారం ఉదయం పార్టీ అనుబంధ సంఘాలతో దశ లువారిగా లోకేష్ సమీక్షించ నున్నారు.

యువగళం వాస్తవ స్థితిగతులను జగన్ కళ్ళతో చూడొద్దు : జీవీఎల్

- తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అవకాశవాద రాజకీయాలకు బలైన ఆంధ్రా యువతకు బాసటగా నిలిచి, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర యొక్క వాస్తవ స్థితిగతులను బిజెపి నాయకుడు జీవీఎల్ నరసింహారావు జగన్ కళ్ళతో చూడకూడదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని కాపాడుకోవడానికి శక్తివంచన లేకుండా శ్రమించే జీవీఎల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాగోగుల గురించి మాత్రం ఇసుమంతైనా కృషి చేయండని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా ప్రభావంతమైన పనితీరుతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించడం ద్వారా తానేంటో నిరూపించుకున్న నారా లోకేష్ ఆనాటి మీ బిజెపి ప్రభుత్వంలోని పెద్దలతో శభాష్ అనిపించుకున్న విషయాన్ని జీవీఎల్ గుర్తు చేసుకుంటే మంచిదని హితవు పలుకుతూ, నారా లోకేష్ నాయకత్వ పటిమను చూసి ఓర్చుకోలేకనే జగన్మోహన్ రెడ్డిని తృప్తి పరచడానికి జీవీఎల్ ప్రయత్నిస్తున్నట్లుందని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డికి కష్టం వస్తే క్షణం ఆలస్యం చేయకుండా వాలిపోయే జీవీఎల్ నరసింహారావు చరిత్ర ఏమిటో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం ఎప్పుడో గుర్తించిందని తెలిపారు. అధికార పక్షం చేసే ప్రజా వ్యతిరేక నిర్ణయాల పైన ఏనాడూ నోరు మెదపని జీవీఎల్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ పై అవాకులు చవాకులు మాట్లాడి జగన్మోహన్ రెడ్డి మెప్పు పొందడానికి తీవ్రంగా శ్రమిస్తానడంలో అతిశయోక్తి లేదని ఆరోపించారు. యువ గళం పేరుతో నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు వస్తున్న విశేష స్పందనను చూసి జడుసుకున్న వైసిపి నాయకత్వానికి ధైర్యం చెప్పడానికే జీవీఎల్ నరసింహారావు లోకేష్ పాదయాత్రను తక్కువ చేసి మాట్లాడినట్లుందని ఉమేష్ ఆరోపించారు.

ఘనంగా రథోత్సవం

పలమనేరు - విశాలాంధ్ర: కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దేవస్థానం వద్ద నుండి రథోత్సవాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో పురవీధుల గుండా లాగారు. భక్తులు తమ మొక్కుబ డులను చెల్లించుకునేందుకు బొరుగులు మిరియాలు తేరు పై చల్లి మొక్కుబడులు చెల్లించుకు న్నారు. అదేవిధంగా పట్టణంలోని పురవీధుల గుండా ప్రజలు భక్తిశ్రద్ధలతో తేరును ఘనంగా లాగారు. అక్కడ ఏర్పాట్లన్నీ శివాలయం చైర్మన్ వీరభద్ర ఈవో పర్యవేక్షించారు.

బ్రహ్మోత్సవాలకు రండి

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందించిన ట్రస్ట్ బోర్డు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్య వేదు నియోజకవర్గం నాగలా పురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆల యంలో ఫిబ్రవరి 10 నుంచి 20వ తేది వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని ఆలయ ధర్మకర్తల మండలి ఆహ్వా నించారు.ఆదివారం రేణిగు ంట ఎయిర్ పోర్టు వద్ద నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్ సమ క్షంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు మునివేలు, మంజుల ఉమాపతి,అజయ్ కుమార్,కవిత నాని, సురేష్ ,చిత్ర,సత్య,ఆనంద్ తదితరులు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిని కలిసి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు.ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు సతీష్ శర్మ,లోకనాథస్వామి వేదోచరణ మధ్య రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిని ఆశీర్వదిం చారు.తదనంతరం ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఫల పుష్పాలతో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి అందించారు.సురుటుపల్లి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి మహో త్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని,ఇందుకు తగ్గ ఏర్పాట్లు ముం దుగానే పూర్తిచే యాలని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చం ద్రారెడ్డి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలన్నారు.బ్రహ్మోత్సవాలకు సమయం చూసుకొని తప్పకు ండా హాజరవుతానని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేసినట్లు ట్రస్ట్ బోర్డు సభ్యులు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శరవణ తదితరులు ఉన్నారు.

యువ గళంకు తరలిన పులిచెర్ల టిడిపి నాయకులు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు పులిచెర్ల మండలం టిడిపి నాయకులు ఆదివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కల్లూరు నుంచి కాణిపాకం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన పాదయాత్ర రాష్ట్రానికి కీలక మలుపు కానున్నదని అన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు అశ్రుప్, సురేష్, అన్సర్ భాష మోహన్ దాస్, బారేషావల్లి, రెడ్డి శేఖర్ నాయుడు , మునికృష్ణ, సుదర్శన్ నాయుడు, మదనమోహన్ రెడ్డి, హరికృష్ణ, శివ, ప్రవీణ్, మహబూబ్ బాషా, బాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో మాఘమాసం పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం పౌర్ణమి ఆదివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు .ఆలయంలో ఉదయం శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ కాశీ విశాలాక్షి లకు అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు.అర్చనలు, పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలునిర్వహించారు. పెద్దఎత్తునభక్తులుస్వామివారినిదర్శించుకున్నారు

జాతీయ గ్రామీణ బ్యాంకులుఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - చిత్తూరు: జాతీయ గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసిం ది. ఆదివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమా వేశం నేషనల్ గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూప్రజలకు సేవ చేయడానికి ఉద్దేశించిన గ్రామీ ణ బ్యాంకులను ప్రైవేటీకరణ చేస్తే ఖాతాదారులు తీవ్రంగా నష్టపోతారని వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. గ్రామీణ బ్యాంకులలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని జాతీయ బ్యాంకు లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు పిఎల్ ఆనంద్ రెడ్డి , ప్రతాపరెడ్డి , సుబ్రహ్మణ్యం , వెంకటేశ్వరరావు , హరి శశి , శ్రీనివాసరెడ్డి , అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని అడ్డుకుంటే అభివృద్ధి నిరోధకమా...

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అవినీతి పరుల కొమ్ముకాస్తున్న డిప్యూటి సిఎం నారాయణ స్వామికి అక్రమాలను అడ్డుకునే వారు అభివృద్ధి నిరోధకులుగా కనిపించడంలో ఆశ్చర్యం లేదని సామాజిక కార్యకర్త మిట్టపల్లి సతీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం నారాయణ స్వామి తమ స్వంత గ్రామం దాసరపల్లిలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న సంద ర్భంగా తనను అభివృద్ధి నిరోదకుడు అంటూ విమర్శించడంపై మండిపడ్డారు. హై కోర్టు స్టే విధించిన భూముల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఎలా సమ్మతిస్తారంటు ప్రశ్నించారు. మేత బీడు పోరంబోకు స్థలంలో ఎటువంటి నిర్మాణాలు, అభివృధి జరగకూడదు అనే విషయం కూడా తెలియకుండా ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిలో ఎలా ఉన్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి న్యాయస్థానాన్ని అగౌరవ పరచడం సరికాదన్నారు. తన చుట్టూ ఉండే కొందరు నాయకులు గుడి, బడి, పోరం బోకు భూములను కబ్జా చేసి అమ్ముకుంటుంటే అడ్డుకోడం అభివృద్ధి నిరోధక మా స్వామీ అంటూ నిలదీశారు. తన దగ్గర దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయని చెప్పారు. అవసరమైతే పెనుమూరు బస్టాండ్ సెంటర్లో అందరి ముందు ఇస్తానని వాటిని తిరిగి స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి ఇచ్చే దమ్ము స్వామికి సవాలు విసిరారు. 2017లో తాను పెనుమూరు బస్టాండు అవరణలో ఎమ్మెల్యే అయిన స్వామిని కలసి దాసరపల్లి రోడ్డు దుస్తుతి గురుంచి వివరించానని చెప్పారు. అయితే తాను ఏమీ చేయలేనని చేతులు ఎత్తేశారని తెలిపారు. అప్పటిలో తమ గ్రామానికి చెందిన సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి చొరవ తీసుకొని రోడ్డును మంజూరు చేయిం చారని చెప్పారు. రోడ్డు మంజూరు ఫైల్లో ఆ విషయం ఉందని చెప్పారు. 2019 లో వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత స్వామి అనుచరులు టెండర్ ద్వారా రోడ్డు పనులు చేపట్టారని చెప్పారు. అయితే అధికారం అడ్డుపెట్టుకుని రోడ్డున నాసిరకంగా నిర్మించారని ఆరోపించారు. కనీసం 24 అడుగుల వెడల్పు ఉండవలసిన రోడ్డున 10 అడుగులు వేసి మమ అనిపించి అప్పనంగా లక్షల ప్రజా ధనాన్ని దిగమింగారని విమర్శిం చారు. ఆ విషయాన్ని అడిగితే అభివృధి నిరొధకమా స్వామీ అన్నారు.ఆయన అనుచరులు గుట్టలు, చెరువుల్లో మట్టిని తవ్వి అమ్మేస్తుంటే అడ్డుకోవడం తప్పు ఎలా అవుతుందో చెప్పాలని నిలదీశారు. అలాగే తాను దళితుల భూములను కాపాడటం కోసం ప్రయత్నం చేశానని చెప్పారు. తాను స్వామి అనుచరుల అవినీతి చిట్టా విప్పడానికి సిద్ధంగా ఉన్నానని, అయన చర్యలు తీసుకుని నిజాయితీ పరుడని నిరూపించుకోవాలని అన్నారు.

సీనియర్ సిటిజన్లకు ఘన సన్మానం



విశాలాంధ్ర - కార్వేటినగరం: విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పెన్షనారులకు (సీనియర్ సిటిజన్లను ఆధివారం విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈవీ గురురా జారావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 5న విశాంత్రి ఉద్యోగుల్లో 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి సంఘం ఆధ్వర్యంలో సన్మానిం చడం అభినంద నీయమన్నారు. ఎలాంటి పని వత్తిడి లేకుండా ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని పెన్షన్ దారులకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అరుణాచలం రెడ్డి, సుకుమార్రాజు వారి ఆధ్వర్యంలో డాక్టర్ మధుసూధనరాజు, మల్లికా మేశ్వరి, శ్రీధర్ వర్మ, మురహరి, ప్రభావతమ్మ, సంపత్, గంగిరెడ్డి లను శాలు వలు కప్పి, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో జాతీయ సమైక్యతా మారథాన్

- 5కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నవివిధ వయస్కులు

విశాలాంధ్ర- సత్యవేదు: యువతలో జాతీయ సమైక్యతా స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో ఆదివారం శ్రీసిటీలో నిర్వహించిన జాతీయ సమైక్యతా మినీ మారథాన్ (5కె రన్) కోలాహలంగా సాగింది.ట్రిపుల్ ఐటీ, క్రియా యూనివర్సిటీ, శ్రీసిటీ ఫౌండేషన్ సంయుక్తంగా చేపట్టినఈ మారథాన్ లో శ్రీసిటీలోనివివిధ విద్యాసంస్థల విద్యార్థులు, పరిశ్రమల ఉద్యోగులు1000 మందికి పైగా పాల్గొన్నారు.5కె రన్ లో పాల్గొనే వారందరూ క్రియా విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ఉదయం 7 గంటలకు సమావేశమయ్యారు. వారిని నాలుగు వయో సమూహాలుగా విభజించి 30 ఏళ్ల పైబడిన వారికి తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణా రెడ్డి జెండా ఊపి రన్ ప్రారంభించగా,ఐఐఐటీ-శ్రీసిటీ గవర్నర్ల బోర్డు చైర్మన్ ఎం.బాలసుబ్రహ్మణ్యం, క్రియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు, ట్రిపుల్ ఐటీడైరెక్టర్ ప్రొఫెసర్ జి.కన్నబిరాన్ ఇతర వయో విభాగాల వారి రన్ లనుప్రారంభించారు.5కె రన్ సెంట్రల్ ఎక్స్‌ప్రెస్‌వే మీదుగా కొనసాగి ట్రిపుల్ ఐటీ క్యాంపస్ వద్ద ముగిసింది.జాతీయ సమైక్యత నినాదాలతోఉత్సాహంగా సాగిన మారథాన్ ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. పరుగులో పాల్గొన్న వారితో పాటు, వారిని ఉత్సాహపరిచేందుకు పెద్ద సంఖ్యలోవాలంటీర్లు కూడామార్గం పొడవునా బారులు తీరారు.శ్రీసిటీమేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో మారథాన్‌నిర్వాహకులను, పాల్గొన్న వారందరినీ అభినందించారు. ఈ తరహా కార్యక్రమాలుస మాజంలోని ప్రజల మధ్య విభేదాలను తగ్గించి,ఐక్యత మరియు ఏకత్వ భావనను బలోపేతం చేసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.మారథాన్ అనంతరం జరిగిన సమావేశంలో నాలుగు వయో విభాగాల్లో ఒక్కో విభాగంలో మొదటి ముగ్గురు విజేతలకు ఎం.బాలసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ నిర్మలరావు, ప్రొఫెసర్ జి.కన్నబిరాన్ బహుమతులు అందజేశారు. పాల్గొన్న వారందరికీ డిజిటల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్,శ్రీసిటీ డీఎస్పీ జగదీష్ నాయక్, సీఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



శాస్త్రోక్తంగా త్రిశూల స్నానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: దక్షిణ కైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో ఆదివారం త్రిశూల స్నాన వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి యేటా మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా త్రిశూల స్నానం వేడుకలు నిర్వహించారు. మొదట అలంకార మండపంలో వినాయకుడు, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి, జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఉత్సవమూర్తులు, త్రిశూలంను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ ఉత్సవ మూర్తులను చప్పరాలపై ఉంచి స్వర్ణముఖినది వద్దకు తీసుకొచ్చారు. స్వర్ణముఖినది ఒడ్డున ఈ ఉత్సవమూర్తులను ఉంచారు. అక్కడ ముందుగా గణపతి పూజ, కలశ స్థాపన పుణ్యాహవచనం చేశారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాఘ పౌర్ణమి విశిష్టతను పురోహితులు భక్తులకు వివరించారు. అక్కడే త్రిశూలానికి పూజలు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛ రణల మధ్య త్రిశూలానికి స్వర్ణముఖి నదిలో స్నానం చేయించారు. దీప, ధూప, నైవేద్యం అఖండ దీపారాధన, కుంభహారతి, నక్షత్ర హారతి, వేద పారాయణం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం పఠించి స్వామి అమ్మవారికి నీరాజనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎంజిఎం ఉచిత మెగా వైద్య శిబిరం

- 300 మందికి వైద్యపరీక్షలు, మందులు పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎంజిఎం హాస్పిటల్ వారు ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలునిర్వహించి, మందులు పంపిణి చేశారు. ఏర్పేడు మండలం లోని ఫాక్స్ లింక్ కంపెనీ సిబ్బందికి శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది మహి ళా సిబ్బంది పాల్గొని వారికి అవసరమైన సలహాలు, సూచనలు తెలుసు కు న్నారు. ఈ వైద్య శిబిరంలో కావలసిన మందులు కూడా ఉచితంగానే పంపిణీ చేశారు. ప్రత్యేకంగా మహిళలు పాల్గొన్న ఈ శిబిరంలో గర్భ సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మీప్రసన్న, పంటి సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ అర్చన, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ జంబూరాజా వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంను ఉద్దేశించి హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి, చుట్టు పక్క గ్రామాలు, ప్రైవేట్ కంపెనీ సిబ్బందికి వారి ఆరోగ్యరీత్యా ఉచిత క్యాంపులు నిర్వహించ తలచామని రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, త్వరలో ఎంజిఎం హాస్పిటల్స్ నందు ఇఎస్ఐ సదుపాయం వసతి కూడా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

పురపాలకసంఘం ప్రత్యేక అధికారిగా రామారావు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలకసంఘం ప్రత్యేక అధికారిగా ఆర్డీవో కేఎస్ రామారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావును పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్డీవో కేఎస్ రామారావు పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తి పురపాలక సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. పురపాలక ఉద్యోగులు కూడా ఇందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనరు బి.బాలాజీ నాయక్, డీఈ పి.వెంకట్రమణ, రెవిన్యూ ఆఫీసరు పీఎంవీ నారాయణరెడ్డి, రెవిన్యూ ఇన్స్ పెక్టర్లు పి.రవికాంత్, బి.బాలచంద్రయ్య, శానిటరీ ఇన్స్ పెక్టరు ఇ.శ్రీనివాసులు, ఎస్ హుస్సేన్ అహ్మద్, కె దివ్య హాసిని తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి విజ్ఞాన మేళా ఏర్పాట్లు పరిశీలన



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి విజ్ఞాన మేళా ఏర్పాట్లను ఆదివారం జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇదివరకే మండల స్థాయిలలో ఎంపికైన నమూనాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచనున్నట్లు చెప్పారు. ఒక్కో మండలం నుంచి ఐదు ప్రదర్శనలు ఎంపిక చేశామన్నారు. జిల్లా నుంచి మొత్తం 170 నమూనాలను ఇక్కడ ప్రదర్శించనున్నామన్నారు. ఇందులో ఎంపికైన అత్యుత్తమ 10 ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఈ నెలలో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో వీటిని పంపుతా మన్నారు. తిరుపతి జిల్లా పరిధిలోని 34 మండలాల్లోని పాఠశాల విద్యార్థులు ఈ విజ్ఞాన మేళాలో పాల్గొంటారన్నారు. ఈయన వెంట పుత్తూరు ఉప విద్యాశా ఖాధికారి రఘురామయ్య, జిల్లా సైన్సు అధికారి భానుప్రకాశ్, శ్రీకాళహస్తి ఎంఈవో భువనేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు కత్తి రాజేశ్వరి ఉన్నారు.

జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

6న కలెక్టర్ కార్యాలయం కు పెద్ద సంఖ్యలో తరలిరండి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

ఆటో మైక్ ప్రచారాన్ని ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి : జగనన్న గృహ నిర్మాణానికి లబ్ధిదారులకు ఐదు లక్షలు మంజూరు చేసి ఇవ్వాలని,జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలను కల్పించాలని,లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. ఆదివారం ఎ.బి బర్దన్ కాలనీలో ఆటో మైక్ ప్రచార జాతా ను ఎర్ర జెండాను ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ జగనన్న గృహ సముదాయాలు ఎక్కడా సవ్యంగా జరగటం లేదన్నారు , ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయం సరిపోక లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు, జగనన్న కాలనీలలో చాలా గృహాలు పునాదులకే పరిమితం అయ్యాయని అన్నారు. ప్రభుత్వ సహాయం సరిపోక అదనపు భారం భరించలేక చాలామంది ఇల్లు కట్టుకోలేదని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా చాలామందికి ఇల్లు ఇవ్వాలని, కొన్ని ప్రాంతాల్లో ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని వారు కోరారు. జగనన్న గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ, లక్షా ఎనభై వేలు, ఉపాధి హామీ పథకం ద్వారా రూ,ముప్పై వేలు ఇస్తున్నది, మరి రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇల్లు నిర్మాణంలో ఎంత ఇస్తున్నదని ప్రశ్నించారు, ఇవ్వక పోగా విస్తృతమైన ప్రచారం చేసుకొంటున్నదని ఘాటుగా విమర్శించారు. పెరిగిన ధరలు కనుగుణంగా సిమెంట్. ఇసుక , కమ్మి, ఇనుము,ఉచితంగా పంపిణీ చేయాలని కోరేందుకు ఫిబ్రవరి 6 వ తేదీన లబ్ధిదారులతో కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జరుగును. ఈ ధర్నా కార్యక్రమం కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ గారు , సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి గారు హాజరవుతున్నారు కావున లబ్ధిదారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చిన్నం పెంచలయ్య , ఎ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ , సీపీఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ , నగర కార్యవర్గ సభ్యులు ఎం రామకృష్ణ , పూర్ణ , దప్పు సూరి , పెద్ద సంఖ్యలో లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రతిరూపాలు గృహ సారధులు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిరూపాలు నూతనంగా నియమించిన గృహ సారధులని గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. ఆదివారం గూడూరులోని డాక్టర్ సీఆర్. రెడ్డి కల్యాణ మండపంలో నూతనంగా ఎంపికైన గృహ సారధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు గృహసారథులు కష్టపడి పని చేయాలన్నారు. మళ్లీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కష్టపడి పనిచేసిన వారందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్యే వరప్రసాద్ ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని పాలిస్తూ మరోవైపు పార్టీ పటిష్టతకు అనేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దీనిలో భాగంగా నూతనంగా గృహ సారధులను నియమించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి గృహ సారధులు ఎంతో కీలకమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఎక్కడైనా పార్టీకి నష్టం కలుగుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీకి కష్టపడి పని చేసిన వారికి మరల వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నాసిన నాగులు, బత్తిని విజయ్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, మోబిన్, మురళి, రాజా, నరసయ్య, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

'విశ్వభారతి' లో 'అమ్మకు వందనం'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఆదివారం కరస్పాండెంట్ దేరంగుల శ్రీధర్, శోభా ఆధ్వర్యంలో 'అమ్మకు వందనం' అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ తల్లి పాదాలకు పాదపూజ చేసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ దేరంగుల శ్రీధర్ మాట్లాడుతూ... భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సమున్నత స్థానం ఉందన్నారు. ఎన్ని జన్మలెత్తినా తల్లి రుణం తీర్చుకోలేనిదని చెప్పారు. తల్లి తన ప్రేమను పిల్లలకు నిరంతరం పంచుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఉంటుందన్నారు. వారి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శోభా, ఉపాధ్యాయులు వసల వీరాస్వామి, సుధాకర్, రాజశేఖర్, లలినీ కుమార్, ఓంకార్, విజయ్, జ్యోతి, నూర్జహాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అపోలో ప్రతాప్ రెడ్డికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అపోలో ఆస్పత్రి అధినేత ప్రతాప్ రెడ్డికి ఆదివారం ధర్మకర్తల మండలి మాజీ సభ్యురాలు, స్లైప్స్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ ప్రమీలమ్మ శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రసాదాలు అందజేశారు. ప్రతాప్ రెడ్డి 91వ జన్మదినం పురస్కరించుకుని డాక్టర్ ప్రమీలమ్మ స్వయం గా ప్రతాప్ రెడ్డి వద్దకు వెళ్లి శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించి ప్రసాదాలు అందించారు. ప్రతాప్ రెడ్డి ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆమె కోరుకున్నారు.

యువగళానికి అడ్డొస్తే తొక్కుకుంటూ పోతాం

జగన్ ప్రభుత్వానికి అంతిమయాత్ర ఆరంభం

విశాలాంధ్ర - గూడూరు : టీడీపీ జాతీయ కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్రతో జగన్ ప్రభుత్వానికి అంతిమయాత్ర ఆరంభమైందని యువగళానికి అడ్డొస్తే తొక్కుకుంటూ పోతామని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఆదివారం గూడూరు పట్టణం గమళ్ల పాళెంలోని నియోజకవర్గ టీడీపీ కార్యలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను స్వాహా చేసి పంచాయతీ సర్పంచులకు చుక్కలు చూపిస్తున్నారన్నారని ఆరోపించారు. అప్పుల పాలన చేస్తూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సుపరిపాలన అందిస్తామని తెలిపారు. ఈ నెల 6తేదీ నుంచి ప్రారంభమయ్యే గూడూరు నియోజకవర్గం ఇంటింటికి సునీల్ కుమార్ కార్యక్రమం ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రియురాలి ఇంటి ముందు ప్రియుడి ఆత్మహత్యాయత్నం

ఇరువురి నడుమ మనస్పర్థలే కారణం - విద్యార్థి తేజ పరిస్థితి విషమం

విశాలాంధ్ర - గూడూరు : ప్రేమ వ్యవహారంలో మనస్థాపం చెంది ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో తేజ అనే యువకుడు పురుగుల మందు తాగి, ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోవడంతో తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. తేజను స్థానికులు 108 వాహనంలో గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. యువకుడు తీవ్ర గాయాలతో విషమ పరిస్థితుల్లో ఉన్నాడు. శరీరం 80 శాతం కాలిపోవడం, పైపెచ్చు పురుగుల మందు సేవించి ఉండడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు అంటున్నారు. వివరాల మేరకు కోట మండలం చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన తేజ అనే యువకుడు ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి చెందిన స్వాతితో ప్రేమ వ్యవహారం నడుస్తోంది. ఏమైందో ఏమో కానీ ఆదివారం తేజ కురుగొండ గ్రామానికి వచ్చి యువతి ఇంటి ముందు పురుగుల మందు తాగి, ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిబ్బంటించుకున్నాడు. స్థానికులు 108లో తీవ్రగాయాలైన యువకుడిని గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. తేజ తీవ్ర గాయాలతో విషమ పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నాడు. హాస్పిటల్స్ సిబ్బంది ఓజిలి పోలీసులకు సమాచారం అందించారు.

దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు త్యాగరాజావీది లోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు ఆదివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి ముఖ్య అతిధిగా విచ్చేశారు. దాతగా కనుమూరి సుందర రామిరెడ్డి జ్ఞాపకర్ధం కనుమూరి సీతా రెడ్డి వ్యవహరించి రూ. 5 వేలు అందించారు.

కందాటిశంకర్‌రెడ్డి మృతికి సిపిఐ నేత నారాయణ సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మాజీ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి మృతి పట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ సంతాపం తెలియజేశారు. ఎస్వీ యూనివర్సిటీ లో విద్యారి దశనుండి కందాటి శంకరెడ్డి తనకు పరిచయం అని పేర్కొన్నారు. నారాచంద్రబాబు నాయుడికి కుడిబుజం లా కొన్నెండ్లు కొనసాగారు . అదరితో చనువుగా వుండేవారు.శంకరెడ్డి మరణం పట్ల ప్రగాడ సంతాపం తెలియజేస్తూ వారికుటుంబ సభ్యులకు నాసానుబూతిని తెలియజేస్తున్నాను అని ఒక ప్రకటనలో తెలిపారు.

శంకర్ రెడ్డి మృతికి సిపిఐ సంతాపం : తిరుపతి మాజీ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సిపిఐ తిరుపతి జిల్లా సమితి కార్యదర్శి పి.మురళి ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. శంకర్ రెడ్డి గారు తిరుపతి మున్సిపల్ చైర్మన్గా ఉన్న సందర్భంగా ఆయన దృష్టికి తెచ్చిన సమస్యల్ని పరిష్కరిం చడానికి కృషి చేసే వారిని, కమ్యూనిస్టులు పట్ల వారి పోరాటాల పట్ల సానుకూలంగా ఉండేవారిని ఆయన ప్రకటనలో తెలిపారు. ఆయన మరణం తిరుపతి పట్టణ ప్రజలకు లోటనీ తెలిపారు. ఆయన చేసిన పనులు తిరుపతి ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు.

కందాటి శంకర్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే చెవిరెడ్డి సంతాపం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి మాజీ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి మృతదేహానికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఆదివారం సాయంత్రం శంకర్ రెడ్డి ఇంటికి చేరుకుని భౌతిక కాయానికి అంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరితో మమేకమై ప్రతి ఒక్కరినీ ఎంతో ఆప్యాయంగా పలుకరించే మంచి మనస్సు కలిగిన వ్యక్తి శంకర్ రెడ్డి అకాల మరణం ప్రజలందరికీ తీరని లోటుగా భావిస్తున్నానన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

తుమ్మలగుంటలో..ప్రభుత్వ సలహాదారు సజ్జలకు సాదర స్వాగతం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి ఆదివారం తిరుపతి గ్రామీణ మండలం తుమ్మలగుంట గ్రామంలో సాదర స్వాగతం లభించింది. తిరుమల శ్రీవారి దర్శనం తర్వాత సజ్జల రామకృష్ణా రెడ్డి కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్లారు. తిరుపతి రూరల్ మండలం మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, చిగురువాడ సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్ రెడ్డి, పుదిపట్లకు చెందిన వైసీపీ నేత మల్లారపు శ్రీరాములు ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంటి వద్ద సజ్జలకు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అంతకుముందు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వీరందరినీ ప్రత్యేకంగా సజ్జల రామకృష్ణా రెడ్డికి పరిచయం చేశారు.

నూతన గ్రామ సచివాలయ భవనాలు ప్రారంభించిన చెవిరెడ్డి

- రూ.80లక్షలతో భవంతుల నిర్మాణం, అధునాతన సౌకర్యాలు
- పౌర సేవలకై ప్రజలకు అంకితం చేశామన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి
- సచివాలయం కేంద్రంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- సర్వత్రా సంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :గ్రామ సచివాలయాల వేదికగా ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభించాలన్న ఉద్దేశ్యం, పౌర సేవలను మరింత దగ్గరకు అందించాలనే మంచి ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి అర్బన్ మండలం పరిధిలోని మంగళం, బీటీఆర్ కాలనీలో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాల భవంతులను ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అర్హులైన అంద రికీ అందేలా చేయటం కోసం, గ్రామ ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. గ్రామ సచివాలయం వేదికగా ప్రభుత్వ పాలన వేగవంతం చేయటం వల్ల ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేందుకు వీలుకలుగుతోందన్నారు.

రూ.80 లక్షలతో భవనాల నిర్మాణం...: ఒక్కో గ్రామ సచివాలయ భవనానికి రూ.40లక్షలు మేరకు ఖర్చు చేసి రెండు భవనాలకు రూ.80లక్షల నిధులు వెచ్చించి నూతన భవనాలు నిర్మించారు. ఆ భవనాల్లో పౌర సేవలకు అవసరమైన అన్ని రకాల వసతులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఏదేని సమస్య పరిష్కారంకై గ్రామ సచివాలయంకు వచ్చే ప్రజలు తమ సమస్యలు చెప్పడానికి వీలుగా స్పందన కేంద్రంను ఏర్పాటు చేయడంతో పాటు ఆ సమస్య పరిష్కారంపై నిర్ణయం తీసుకునే అధికారులు సైతం అక్కడే అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆదేశించారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన గ్రామ సచివాలయాలు అరాకొర వసతులతో అద్దె భవనాల్లో ఉండటం శ్రేయస్కరం కాదన్న ఆలోచనతో శాశ్వత భవనాలు కట్టించడం జరిగిందన్నారు.

పౌరులకు మెరుగైన సేవలు అందాలి...: నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాల నుంచి పౌరులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి అక్కడి సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంకై సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి అర్హతే ప్రామాణికంగా తీసుకుని అమలు పరచాలన్నారు. ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలిచే కీలక నిర్ణయాలు తీసుకునే సచివాలయ భవనాలను దేవాలయాలుగా భావించాలని సూచించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, లక్ష్మీ నారాయణ, శివకుమార్ రాజు, నారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి, హరికృష్ణలతో పాటు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై పారదర్శక విచారణ అపోహలకు తావు లేదు: డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : నారాయణ ఇంజినీరింగ్ కళాశాల వసతిగృహంలో బీటెక్ రెండవ సంవ త్సరం చదువుతున్న విద్యార్థి ఓబులరెడ్డి ధరణేశ్వర రెడ్డి ఫ్యాన్ కు ఉరివేసుకుని అనుమానస్పదగా చనిపోయిన సంఘటనలో విచారణ చేపడుతున్నామని డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన గూడూరులోని ఎస్డీపీఓ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి ఆత్మహత్య పట్ల విచారణ పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావు లేదన్నారు. మృతుడు ధరణేశ్వర రెడ్డి ఎంతో సౌమ్యుడన్నాడు. కుటుంబ కలహాలేమీ లేవన్నారు. చదువులో ఉత్తమ ప్రతిభను కనబరుస్తాడన్నారు. అతని మృతికి నారాయణ కాలేజి యాజమాన్యమే బాధ్యులని మృతుని తల్లిదండ్రులు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసులో పోలీసులు నిస్పక్షపాతంగా దర్యాప్తు చేసి, నిజా నిజాలు నిగ్గు తేల్చి, సదరు విద్యార్థి ఓబులరెడ్డి ధరణేశ్వరరెడ్డి మరణానికి కారకులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేసులో ఎటువంటి అపోహలకు తావులేకుండా పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రాజీవ్‌నగర్‌లో కష్టాల కాపురం

బడి, గుడి, స్మశాన వాటిక అన్నీ కరువే - ఏలికల హామీలన్నీ నీటి మూటలే

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీ వాసులు కష్టాల కాపురం చేస్తున్నారు. ఇక్కడ కాలనీ ఏర్పడి సుమారు దశాబ్దకాలం దాటి పోయినా మౌళిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఫలితంగా రాజీవ్ నగర్ వాసులు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. ఇక్కడ బడి, గుడి, స్మశాన వాటిక ఏమీ లేవు. పాలకులు మాత్రం తాము రాజీవ్ నగర్ లో ఎక్కడా లేని అభివృద్ధి చేసేశామని డాంభికాలు పలుకుతుండటం కొసమెరుపు. ఏలికల హామీలన్నీ నీటి మూటలుగా మారాయి.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో శ్రీకాళహస్తి పట్టణ శివారులో రాజీవ్ నగర్ పురుడు పోసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడానికి ఇక్కడ సుమారు 295 ఎకరాల భూమి సేకరించారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో నివాసం ఉండే సుమారు 7వేల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశారు. అప్పట్లో ఇళ్ల కేటాయింపు బాధ్యత పురపాలక సంఘం కౌన్సిలర్లకు అప్పగించారు. ఇలా చేయడం వలన చాలా అక్రమాలు జరిగాయి. ఈ అక్రమాలపై పలు పర్యాయాలు పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు పలు విడతలుగా విచారణ జరిపి 2వేలకు పైగా ఇళ్ల పట్టాలు రద్దు చేశారు. ఇది వేరే సంగతి. రాజీవ్ నగర్ లో ఇళ్లు నిర్మించుకోవడానికి మొదట్లో కనీసం నీరు కూడా అందుబాటులో ఉండేది కాదు. అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ఇక్కడ చాలా మంది ఇళ్లు నిర్మించుకుని నివాసం ఏర్పరుచుకున్నారు. రాజీవ్ నగర్ లో ప్రస్తుతం 2వేలకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇవి కాకుండా రాజీవ్ నగర్ పక్కనే తెలుగుదేశం హయాంలో అందరికీ ఇళ్లు పథకం కింద 4వేలకు పైగా జీప్లస్-2 విధానంలో అపార్టుమెంట్లు నిర్మించారు. ఇవి ఇంకా లబ్ధిదారులకు కేటాయించలేదు. ఇక ఈ కాలనీకి సమీపంలోనే జగనన్న కాలనీ నిర్మిస్తున్నారు. ఈ కాలనీలో సుమారు 2వేలు మందికి స్థలం కేటాయించారు. ఇందిరమ్మ ఇళ్లు, టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీ మూడు కలిపితే ఇక్కడ సుమారు 8వేల ఇళ్ల వరకు ఉంటాయి.

బడి... గుడి... స్మశానం కరువే: పేదలు నివసించే ప్రాంతాల్లో కనీస వసతులు కల్పిం చాల్సిన బాధ్యత ఏలికలిది. ఈ సదుపాయాలు పొందడం రాజ్యాంగం పేదలకు కల్పించిన ప్రాథమిక హక్కు. అయితే రాజీవ్ నగర్ కాలనీ వాసుల విషయంలో పాలకులు ఈ మౌళిక సూత్రాలు పాటించడం లేదు. ఈ కాలనీ ఏర్పడి సుమారు 15ఏళ్లు అయినప్పటికీ ఇక్కడ బడి... గుడి ఏమీ ఏర్పాటు చేయలేదు. కనీసం అంగన్ వాడీ లేదు. సుమారు 8వేల మం దికి స్థలాలు కేటాయించిన కాలనీలో ఇంతవరకు స్మశాన స్థలం కూడా కేటాయిం చలేదంటే... ఈ కాలనీ వాసుల పట్ల పాలకులకు ఏమాత్రం ప్రేమ ఉందో అర్థమవుతోంది. ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలోగల స్వర్ణముఖినది స్మశాన వాటికకు తీసుకెళ్లాల్సి వస్తోంది. ఇక బడికి వెళ్లాలంటే సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలోని శ్రీకాళహస్తికి వెళ్లాలి. దీంతో కొంతమంది బడికి దూరం కావాల్సి వస్తోంది. అంగన్ వాడీ కేంద్రం లేక పోవడంతో చిన్న పిల్లలు రామచంద్రాపురం, కొత్తకండ్రిగ, శివనాథపురం ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అంగన్ వాడీ కేంద్రం లేక పోవడంతో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్ల వద్దే ఉంచుకుంటున్నారు. వీరికి ఐసీడీఎస్ నుంచి అందాల్సిన పౌష్టికాహారం అందడం లేదు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం కోసం శ్రీకాళహస్తికి వెళ్లాల్సి వస్తోంది. అంతదూరం వెళ్లడానికి వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ప్రథమ చికిత్స కేంద్రం కూడా లేదు. తల నొప్పి మాత్ర కావాలన్నా శ్రీకాళహస్తికి రావాల్సిందే.

రోడ్ల పరిస్థితి మరీ అధ్వానం: రాజీవ్ నగర్ లో రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. ఇక్కడ కొన్ని వీధుల్లో మాత్రమే సిమెంటు రోడ్లు వేశారు. అవి కూడా తెలుగుదేశం హయాంలో నిర్మించినవే. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇక్కడ కనీసం ఒక్క అడుగు రోడ్డు కూడా నిర్మించలేదు. రూ.కోటితో వంద అడుగులు రోడ్డు నిర్మిస్తామని వైసీపీ నేతలు హామీలు గుప్పించారు. మూడన్నర ఏళ్లు అవుతున్నప్పటికీ వంద అడుగుల రోడ్డు గురించి వారు పట్టించుకోలేదు. వర్షం వస్తే ఈ రోడ్డులో వెళ్లాలంటే పడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. రోడ్డు మొత్తం బురదమయం అవుతుంది. ఇక చాలా వీధుల్లో సిమెంటు రోడ్లు లేక పోవడంతో రాజీవ్ నగర్ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

తాగునీటికీ తిప్పలే: పేద, మధ్య తరగతి ప్రజలు నివసించే రాజీవ్ నగర్ లో తాగునీటికీ తిప్పలు తప్పడం లేదు. ఇక్కడ ఎపుడు తాగునీరు వస్తుందో తెలియదు. పైపు లైన్లు ఎపుడూ మరమ్మతుకు గురవుతూనే ఉంటాయి. టీడీపీ హయాంలో రాజీవ్ నగర్ కాలనీకి తెలుగుగంగ నీరు తెప్పించారు. ఆ నీరే ప్రస్తుతం ఈ కాలనీ వాసులకు దిక్కవుతోంది. అయితే పురపాలక సంఘం నిర్వహణ లోపం కారణంగా రాజీవ్ నగర్ లో తరచూ తాగునీటి సమస్య ఉత్పన్నమవుతోంది. వేసవి కాలంలో ఈ సమస్య మరింతగా జఠిలమవుతూ ఉంటుంది. ఈ సమస్యలు పాలకులకు తెలిసినా ఎందుకో శాశ్వత పరిష్కారానికి కృషి చేయడం లేదు. ఏలికలు, అధికారులు ఇకనైనా స్పందించి రాజీవ్ నగర్ లో సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

Before the Motor Accident Claims Tribunal at Tiruttani

MCOP No: 80/2019

Asha and others ...Petitioner

Vs

1) K.Chandrasekhar
2) Reliance General Insurance Co. Ltd., ..Respondents

Notice to the Respondent

R1) K.Chandrasekhar S/o Kumarasamy D.No.19/3, Sadasivam Metha Nagar, Anna Nagar, Thiruvallur-602001, Thiruvallur District.

The above MCOP was filed by the petitioners against you before the subcourt, Tiruttani and ordered notice to you, returnable by 06.02.2023, Please Take notice that the above MCOP case was posted on 06.02.2023 for your appearance and appear on that day at 10.30 AM, either in person or through your counsel, Failing which the matter will be called in your absence and decided on merits

C.J.SREENIVASAN
Counsel for Petitioner